# స్వతంత్రులుగా వ్యవహరించి.. స్వాతంత్ర్యం సాధించి

**దేశ విభజనలో భాగంగా స్వాతంత్ర్యం పొందడానికి లేబర్ పార్టీ ముందు వరుసలో నిలబడింది. జర్మనీ, జపాన్, ఇటలీకి వ్యతిరేకంగా బ్రిటిష్‌వారు చేస్తున్న యుద్ధానికి సాయపడటం కోసం కాంగ్రెస్‌లో అనుకూల, ప్రతికూల వాదనలు తీవ్రమయ్యాయి. స్వాతంత్ర్య సాధనలో ఎదురైన ఎత్తుపల్లాలను తెలుసుకుందాం.**



డీఎస్సీ ప్రత్యేకం
చరిత్ర

దేశ విభజన స్వాతంత్ర్యం (1939-1947)

- 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి.
- ఈ చట్టం ప్రకారం జరిగిన ఎన్నికల్లో జనాభాలో ఓటు హక్కు పొందినవారి శాతం రాష్ట్ర శాసన సభ ఎన్నికలు-12 శాతం, కేంద్ర శాసనసభ ఎన్నికలు-1 శాతం.
- ఈ చట్టం ప్రకారం బ్రిటిష్ ఇండియాలోని 11 రాష్ట్రాల్లో 1937లో ఎన్నికలు నిర్వహించగా అధిక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఎన్నికయ్యారు.
- జర్మనీ, జపాన్, ఇటలీ వ్యతిరేకంగా ఆంగ్లేయులు చేస్తున్న యుద్ధానికి సహాయపడటంపై కాంగ్రెస్‌లో అనుకూల, ప్రతికూల వాదనలు తీవ్రరూపం దాల్చాయి.
- యుద్ధ కాలంలో ఇంగ్లండ్‌లో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన విన్‌స్టన్ చర్చిల్ నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం తమ సామ్రాజ్యాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రయత్నించారు.
- కానీ వారితో పోల్చుకుంటే భారతీయులు స్వాతంత్ర్యం పొందటానికి లేబర్ పార్టీ ఎక్కువ సుముఖంగా ఉంది.
- బ్రిటిష్ సామ్రాజ్యం కింద భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి ఇవ్వడానికి బ్రిటన్ అంగీకరించింది. కానీ కాంగ్రెస్ సంపూర్ణ స్వాతంత్ర్యం కోరింది.
- బ్రిటిష్ విధానాలతో విసిగిపోయిన కాంగ్రెస్ 1939 అక్టోబర్‌లో రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలచే రాజీనామా చేయించింది.
- బ్రిటిష్ వారిపై ఒత్తిడి తీసుకురావడానికి 1940-41లో కాంగ్రెస్ సత్యాగ్రహాలు నిర్వహించింది.

ముస్లిం లీగ్

- ఈ పార్టీ 1906లో ఏర్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని ముస్లిం భూస్వాముల ప్రయోజనాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ పార్టీకి 1930 వరకు పెద్దగా ప్రజల మద్దతు లేదు.
- 1909లో ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేశారు.
- 1937లో రాష్ట్ర ప్రభుత్వాలకు జరిగిన ఎన్నికల్లో దేశంలో 482 ముస్లిం నియోజకవర్గాల్లో ముస్లింలీగ్ 102 స్థానాలను గెలుచుకుంది.
- కాంగ్రెస్ కూడా 58 ముస్లిం నియోజకవర్గాల్లో పోటీ చేసి 28 స్థానాల్లో గెలిచింది.
- 1937 ఎన్నికల్లో మొత్తం ముస్లిం ఓట్లలో 4.4 శాతం మాత్రమే ముస్లింలీగ్‌కు లభించాయి.
- యునైటెడ్ ప్రావిన్సెస్, బాంబే, మద్రాస్‌లలో ముస్లింలీగ్‌కు కొంత ఆదరణ లభించింది.
- పది సంవత్సరాల తర్వాత ఏర్పడిన పాకిస్థాన్ రాష్ట్రాలైన బెంగాల్, నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్, పంజాబ్‌లలో అది చాలా బలహీనంగా ఉన్నది.
- 1937లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్-ముస్లిం లీగ్ సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ నిరాకరించడం ముస్లింలీగ్ కినుక వహించింది.
- సింధ్ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. కానీ 1946లో జరిగిన రాష్ట్ర, కేంద్ర శాసనసభల ఎన్నికల్లో ముస్లింలీగ్ విజయభేరి మోగించింది.
- ముస్లింలీగ్‌లో సభ్యత్వం తీసుకోవడాన్ని కాంగ్రెస్ నిషేధించింది. మౌలానా ఆజాద్ వంటి వారు అభ్యంతరం తెలిపాకే 1938లో హిందూ మహాసభలో సభ్యత్వాన్ని కాంగ్రెస్ నిషేధించింది.

1937-47 మధ్య ముస్లింలలో ముస్లింలీగ్ పట్ల ఆదరణ పెరగడానికి కారణాలు

1. ముస్లింల పట్ల కాంగ్రెస్ సున్నితత్వంతో స్పందించడం లేదని ముస్లింలీగ్ ఎత్తిచూపడం
2. ముస్లింలీగ్ సభ్యత్వం ఉన్నవారు కాంగ్రెస్‌లో సభ్యత్వం పొందకుండా నిషేధించడం
3. కాంగ్రెస్ మౌలికంగా హిందువుల పార్టీ అని, ముస్లింలతో అధికారాన్ని పంచుకోవడానికి అది సుముఖంగా లేదని ముస్లింలీగ్ ప్రచారం చేయడం.

పాకిస్థాన్ తీర్మానం

- 'సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ హమారా' అనే కవిత రాసిన ఉర్దూ కవి మహ్మద్ ఇక్బాల్ 1930లో ముస్లింలీగ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ 'వాయవ్య ముస్లిం రాష్ట్ర ఆవశ్యకత'పై మాట్లాడారు.
- పాకిస్థాన్ అనే పేరు కేంబ్రిడ్జిలోని పంజాబీ ముస్లిం అయిన 'చౌదరీ రహ్మత్ అలీ' ప్రతిపాదించాడు. ఈ విద్యార్థి 1933, 1935లో రాసిన కరపత్రాల్లో ఈ రాష్ట్రాలకు ప్రత్యేక జాతీయ ప్రతిపత్తిని ఆశించాడు. అయితే ఇతన్ని ఎవరూ పట్టించుకోలేదు. ముస్లిం నాయకులు దీన్ని ఒక విద్యార్థి కలగా కొట్టేశారు.
- అయితే మారిన రాజకీయ పరిస్థితుల్లో 1940, మార్చి 23న ఉపఖండంలో ముస్లింలు అధిక సంఖ్యలో గల ప్రాంతాల్లో స్వయం ప్రతిపత్తి కోరుతూ ముస్లింలీగ్ ఒక తీర్మానం చేసింది.
- అస్పష్టంగా ఉన్న ఈ తీర్మానం దేశ విభజనను కానీ, పాకిస్థాన్‌ను కానీ పేర్కొనలేదు. తర్వాత దీన్నే పాకిస్థాన్ తీర్మానంగా పిలిచారు.
- 1940-1946 మధ్య ప్రత్యేక దేశం ఆవశ్యకత, దాని ప్రయోజనాల గురించి ముస్లిం ప్రజలను ముస్లింలీగ్ ఒప్పించగలిగింది.
- 1942-45 మధ్య కాలంలో చాలామంది కాంగ్రెస్ నాయకులు జైలులో ఉన్నారు. ఈ కాలంలో ముస్లింలలో ముస్లింలీగ్ ఆదరణ పెంచుకోగలిగింది.

క్విట్ ఇండియా 1942

- 1941 నాటికి జపాన్ ఆగ్నేయ ఆసియాలోకి విస్తరించసాగింది. భారతదేశ భూభాగాలకు కూడా ముప్పు ఏర్పడే పరిస్థితి వచ్చింది.
- జపాన్ వ్యతిరేక యుద్ధంలో భారతీయులు పాల్గొనేలా ఒప్పించడానికి 1942 వసంత కాలంలో సర్ స్టాఫర్డ్ క్రిప్స్ అనే మంత్రిని బ్రిటన్ పంపింది.
- వైస్రాయి కార్యవర్గంలో రక్షణ సభ్యుడిగా భారతీయున్ని ముందుగా నియమించాలని కాంగ్రెస్ పట్టుబట్టడంతో ఈ చర్చలు విఫలమయ్యాయి.
- క్రిప్స్ దౌత్యం విఫలమవడంతో మహాత్మా గాంధీ 1942 ఆగస్టులో క్విట్ ఇండియా (భారతదేశం వదిలి వెళ్లండి) ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- 1942, ఆగస్టు 8న కాంగ్రెస్ ముంబయిలో సమావేశమై క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది.
- ఈ ఉద్యమంలో గాంధీ 'డూ ఆర్ డై' (చెయ్యండి లేదా చావండి) అనే నినాదం ఇచ్చాడు.
- క్విట్ ఇండియా తీర్మానం చేసిన తర్వాత దేశ ప్రజలను ఉద్దేశించి గాంధీజీ విలువైన సందేశమిచ్చాడు. 'ఈ క్షణం నుంచి ప్రతి ఒక్క స్త్రీ, పురుషుడు తమను తాము స్వతంత్రులుగా పరిగణించాలి, స్వతంత్రులైనట్లు వ్యవహరించాలి.. సంపూర్ణ స్వాతంత్ర్యం తప్పించి దేనికీ నేను సిద్ధంగా లేను. అందరం ఉద్యమించి భారతదేశాన్ని విముక్తం చేద్దాం లేదా ఆ ప్రయత్నంలో మరణిద్దాం'.
- 1942, ఆగస్టు 9న ఉదయం గాంధీజీ, పటేల్, నెహ్రూ, మౌలానా ఆజాద్, ఆచార్య కృపలానీ, రాజేంద్రప్రసాద్ వంటి నాయకులను అరెస్టు చేశారు.
- దురదృష్టవశాత్తు ఉద్యమం హింసాయుత రూపం తీసుకుంది. ప్రజలు పోలీసుస్టేషన్లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్ల వంటి ఆస్తులపై విద్యార్థులు దాడులు చేశారు.
- టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగలను కోసేశారు. రైల్వే పట్టాలను తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలు, సైనిక వాహనాలు, రైల్వే బోగీలను తగలబెట్టారు.
- ఈ సమయంలో మద్రాసు, బొంబాయి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఏపీలోని అనేక ప్రాంతాల్లో బ్రిటిష్ అధికారం కనిపించకుండా పోయింది.
- 10 లక్షల పౌండ్ల విలువైన ఆస్తులు ధ్వంసమయ్యాయి. 30 మంది పోలీసులు, 10 మంది సైనికులు మరణించారు.
- 1943 చివరి నాటికి 90,000 మంది జైలు పాలయ్యారు. పోలీసు కాల్పుల్లో 1000 మందికి పైగా మరణించారు.
- అనేక ప్రాంతాల్లో విమానాల నుంచి మిషన్‌గన్‌లతో కాల్పులు జరపడానికి ఆదేశాలు జారీ చేశారు.
- మెరుగైన ఆహారం ఇవ్వాలని, తెల్ల సైనికులతో సమానంగా భారతీయ సైనికులకు సమాన వేతనాలివ్వాలని, జాతీయ సైనికులను, ఇతర రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, ఇండోనేషియా నుంచి భారతీయ సైనికులను ఉపసంహరించాలని ఈ సంఘం కోరింది.
- రహస్య ఉద్యమంలో కాంగ్రెస్‌లోని సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు క్రియాశీలకంగా పాల్గొన్నారు.
- 1942-44 మధ్య మిడ్నాపూర్‌లో ప్రజలు సమాంతర ప్రభుత్వం నడిపారు.
- పశ్చిమంలో సతారా, తూర్పులో మేదినీపూర్ వంటి పలు జిల్లాల్లో స్వతంత్ర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.
- నాజీ సైన్యం సోవియట్ యూనియన్‌పై దండెత్తడంతో ఈ యుద్ధంలో బ్రిటన్‌కు మద్దతునివ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.
- దీనికి విరుద్ధంగా గాంధీజీ వంటివారు బ్రిటన్ భారతదేశం విడిచి వెళ్లిపోతే అది సొంతంగా జపాన్‌ను ఎదుర్కొనగలదని భావించారు.
- అమెరికా యూరప్‌లలో జపాన్ సాధించిన విజయాలు భారతీయులపై బలమైన ముద్రలు వేశాయి. ఐరోపా వలస పాలకులు త్వరలోనే ఓడిపోతారని భావించారు.
- జపాన్ వలె తాము కూడా ఐరోపా వలస పాలకులతో పోరాడి గెలవగలమని భారతీయులు అనుకున్నారు.

హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్

- ఈ సమయంలో హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రజలను సమీకరించడానికి చురుకుగా పని చేశాయి.
- కులం, వర్గాలను అధిగమించి హిందువులందరిని ఏకం చేసి సామాజిక జీవితంలో సంస్కరణలు తీసుకురావాలని ఈ సంఘాలు ఆశించాయి.
- భారతదేశం అధిక సంఖ్యలోనున్న హిందువుల భూమి అనే అభిప్రాయాన్ని కూడా వారు కలిగించారు.
- అయితే కాంగ్రెస్ తమ సభ్యుల్లో లౌకిక అవగాహన పెంచడానికి కాంగ్రెస్ ఎంతో ప్రయత్నించింది. ముస్లిం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంచి ముస్లింలీగ్ హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్ వంటి సంస్థల కార్యక్రమాల ద్వారా ప్రజల్లో కలుగుతున్న తప్పుడు అభిప్రాయాలను తొలగించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది.
- అయితే హిందువుల ఆధిపత్యం గురించి ముస్లింలీగ్‌కు గల భయాలను బ్రిటన్ ఆసక్తిగా వింటే ముస్లింలకు భద్రత కల్పించడానికి సూచనలు చేసింది.

### సుభాష్ చంద్రబోస్

- బ్రిటిష్ వారిని తరిమేయడానికి జపాన్ సాయం తీసుకోవాలని బోస్ భావించాడు. కానీ గాంధీజీ దీనికి ఏకీభవించలేదు.
- అతడు రహస్యంగా జర్మనీకి అక్కడి నుంచి జపాన్‌కు వెళ్లి 1942లో భారతీయ సైనికులతో ఒక సైన్యాన్ని ఏర్పాటు చేశాడు.
- ఇతను రాస్‌బిహారీ బోస్ సాయంతో బర్మా, అండమాన్‌లో భారత జాతీయ సైన్యం ఏర్పాటు చేశాడు.
- తన సైన్యానికి భారత జాతీయ సైన్యం అని పేరు పెట్టాడు.
- బర్మా మలయాళలో బ్రిటన్‌ను జపాన్ ఓడించినప్పుడు బంధించబడిన బ్రిటిష్ సైన్యంలోని భారతీయులే భారతీయ జాతీయ సైన్యంలో చేరారు.
- చంద్రబోస్ జపాన్ సైన్యంతో కలిసి మూడు సంవత్సరాల పాటు యుద్ధం చేశాడు
- 1943, అక్టోబర్ 21న సింగపూర్‌లో స్వతంత్ర భారత (ఆజాద్ హింద్) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు.
- 1944, మార్చి 18న 'ఢిల్లీకి పదండి' నినాదంతో బర్మా దాటి భారతదేశంలోకి ప్రవేశించాడు.
- 1944 మార్చిలో కొహిమాలో భారతీయ జెండా ఎగురవేశాడు.
- స్టాలిన్‌గ్రాడ్‌లో రష్యా చేతిలో నాజీ ఓటమితో మిత్ర పక్షాల విజయాలు ప్రారంభమయ్యాయి.
- సుభాష్ చంద్రబోస్ సైన్యం కూడా బ్రిటిష్ వారి చేతుల్లో ఓడిపోయింది.
- బ్యాంకాక్ నుంచి టోక్యో ప్రయాణిస్తున్న విమానం 1945, ఆగస్టు 23న ప్రమాదానికి గురైంది. సుభాష్ చంద్రబోస్ మరణించినట్లు భావిస్తున్నారు.
- 1944 జూన్‌లో యుద్ధం ముగింపు దశకు చేరుకుంటుండగా బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని చెరసాల నుంచి విడుదల చేసింది.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

### విద్య, ఉద్యోగ సమాచారం

**మెకాన్ లిమిటెడ్‌లో...**

**ప్రభుత్వ రంగ సంస్థ మెకాన్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 309
- పోస్టులు: డిప్యూటీ ఇంజినీర్, ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్, జేఈ, ఎగ్జిక్యూటివ్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 31
- వెబ్‌సైట్: http://www.meconlimited.co.in

**సెయిల్‌లో...**

**స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 45
- పోస్టులు: కన్సల్టెంట్/సీనియర్ మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్, జేఈ, టెక్నికల్ అసోసియేట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 3
- వెబ్‌సైట్: https://www.sail.co.in

**సీఎస్ఐఆర్-ఎస్ఈఆర్‌సీలో...**

**సీఎస్ఐఆర్-స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ సెంటర్ (ఎస్ఈఆర్‌సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 52
- పోస్టులు: సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్
- ఎంపిక: వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: జూలై 22, 23
- వెబ్‌సైట్: https://serc.res.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: ఉద్యమచరిత్ర, విద్యావారిత్రక దృక్పథాలు కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మీజిల్స్ అండ్ రుబెల్లా చాంపియన్ అవార్డు ఏ దేశానికి లభించింది?

పోటీపరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. అక్రమ వలసలను అరికట్టేందుకు ఉద్దేశించిన బిల్లును 2024, ఫిబ్రవరిలో ఆమోదించిన రాష్ట్రం?
   1) పంజాబ్ 2) అసోం
   3) బీహార్ 4) హర్యానా
2. ప్రపంచంలో అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా మార్చిన మొదటి దేశం ఏది?
   1) గ్రీస్ 2) స్పెయిన్
   3) ఘనా 4) ఫ్రాన్స్
3. ఐదో జాతీయ యువజన పార్లమెంట్ ఉత్సవం 2024 థీమ్ ఏమిటి?
   1) Young Voices: Engage, Empower for Nations Transformation
   2) Young India: Our India
   3) Young India: Strong India
   4) Young India: Family for India
4. ఇటీవల ఇ-కామర్స్ కంపెనీ ఫ్లిప్‌కార్ట్ ఏ బ్యాంకు సహకారంతో తన కస్టమర్ల కోసం యూపీఐ సేవలను ప్రారంభించింది?
   1) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
   2) ఐసీఐసీఐ బ్యాంకు
   3) యాక్సిస్ బ్యాంకు
   4) ఇండస్ బ్యాంకు
5. గంగానది డాల్ఫిన్‌లను సంరక్షించే లక్ష్యంతో భారతదేశంలోని మొదటి నేషనల్ డాల్ఫిన్ రీసెర్చ్ సెంటర్ ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
   1) ఉత్తరప్రదేశ్
   2) పశ్చిమబెంగాల్
   3) ఉత్తరాఖండ్ 4) బీహార్
6. సరిహద్దు భద్రతా దళం మొదటి మహిళా స్నైపర్ ఎవరు?
   1) ప్రేరణ దీస్తలి 2) ప్రీతి రజక్
   3) సుమ కుమారి 4) కాంచన్ దేవి
7. గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ 2024కు భారతదేశ జీడీపీ వృద్ధి అంచనాను ఎంత శాతానికి పెంచింది?
   1) 6.1 శాతం 2) 7 శాతం
   3) 6.8 శాతం 4) 6.5 శాతం
8. భారత క్రీడాకారుడు బి.సాయి ప్రణీత్ ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించాడు, అతను ఏ క్రీడకు సంబంధించినవాడు?
   1) హాకీ 2) బ్యాడ్మింటన్
   3) టెన్నిస్ 4) టేబుల్ టెన్నిస్
9. 2024, మార్చి 4న ఏ సంస్థ తన 174వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకొంది?
   1) బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా
   2) ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
   3) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
   4) జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా



| జవాబులు | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 1 | 4. 3 |
| 5. 4 | 6. 3 | 7. 3 | 8. 2 |
| 9. 3 | | | |

1. భారతదేశ మొదటి ప్రభుత్వ యాజమాన్యంలోని ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) కర్ణాటక 2) కేరళ
   3) ఛత్తీస్‌గఢ్ 4) తమిళనాడు
2. అమెరికన్ గోల్ఫర్ టైగర్ ఉడ్స్‌కు ఏ సంస్థ ప్రతిష్టాత్మకమైన బాబ్ జోన్స్ అవార్డును అందజేసింది?
   1) Professional Golf Association
   2) International Golf Federation
   3) United States Golf Association
   4) The Royal and Ancient Golf Club
3. భారత ప్రభుత్వం పోస్టల్ బ్యాలెట్లలో ఓటు వేయడానికి సీనియర్ సిటిజన్ల కనీస వయస్సు ప్రమాణాలను 80 సంవత్సరాల నుంచి ఎంతకు పెంచింది?
   1) 84 2) 85 3) 86 4) 83
4. కేరళ ప్రవేశపెట్టిన భారతదేశపు మొదటి ఏఐ టీచర్ రోబోట్ పేరు ఏమిటి?
   1) Iris 2) Mika
   3) Sophie 4) Aloha
5. ఆన్‌లైన్ ట్రావెల్ టెక్ ప్లాట్‌ఫామ్ Ease my trip ఏ బ్యాంకు భాగస్వామ్యంలో కో బ్రాండెడ్ ట్రావెల్ క్రెడిట్ కార్డ్ EMT క్రెడిట్ కార్డ్‌ను ప్రారంభించింది?
   1) SBI
   2) IndusInd Bank
   3) HDFC Bank
   4) PNB
6. భారతదేశపు మొదటి నీటి అడుగున మెట్రోను ప్రధాని మోదీ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
   1) పశ్చిమబెంగాల్ 2) మహారాష్ట్ర
   3) కర్ణాటక 4) గుజరాత్
7. ఇటీవల గెవ్రా గని దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించేందుకు పర్యావరణ అనుమతిని పొందింది, ఇది ఆసియా అతిపెద్ద బొగ్గు గని కాగా ఏ రాష్ట్రంలో ఉంది?
   1) జార్ఖండ్ 2) ఛత్తీస్‌గఢ్
   3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
8. ఫ్యూచర్ జనరాలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?
   1) అలోక్ రుంగ్తా 2) గీత బత్రా
   3) ఏఎస్ రాజీవ్
   4) ఆశిష్ విజయాకర్
9. ఏ నావికా స్థావరంల సీబర్డ్ పేరుతో భారతదేశపు అతిపెద్ద నౌకాదళ మౌలిక సదుపాయాల ప్రాజెక్టును రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు?
   1) ఐఎన్ఎస్ జటాయు
   2) ఐఎన్ఎస్ విక్రమాదిత్య
   3) ఐఎన్ఎస్ కదంబా
   4) ఐఎన్ఎస్ కవరట్టి

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 2 | 4. 1 |
| 5. 4 | 6. 1 | 7. 2 | 8. 1 |
| 9. 3 | | | |

1. అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) 2024 ప్రచార థీమ్ ఏమిటి?
   1) Accelerate Progress
   2) Inspire Inclusion
   3) Embrance Equity
   4) Lets Break
2. సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్థాపన కోసం వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ఏ రాష్ట్రం సంతకం చేసింది?
   1) గుజరాత్ 2) ఉత్తరప్రదేశ్
   3) కేరళ 4) కర్ణాటక
3. సరిహద్దు లావాదేవీల్లో స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఆర్బీఐ ఏ సెంట్రల్ బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకుంది?
   1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక
   2) బంగ్లాదేశ్ బ్యాంకు
   3) బ్యాంక్ ఆఫ్ ఇండోనేషియా
   4) మాల్దీవ్స్ మానిటరీ అథారిటీ
4. భారతదేశంలోని ఏ రాష్ట్రం విద్యా పునర్ వివాహ ప్రోత్సాహన్ యోజన కింద వితంతు పునర్వివాహానికి ప్రోత్సాహకాలను అందించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది?
   1) బీహార్ 2) హర్యానా
   3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్
5. పనామా అంతర్జాతీయ సౌర కూటమి అధికారికంగా ఆమోదించబడింది, దీంతో ప్రస్తుతం ఎన్ని దేశాలకు @isolaralliance ధ్రువీకరణ సాధనం అప్పగించారు?
   1) 96 2) 97
   3) 119 4) 98
6. విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి నరేష్ కుమార్ ఏ దేశానికి భారత తదుపరి రాయబారిగా నియమితులయ్యారు?
   1) మారిషస్ 2) మారిటోనియా
   3) మాల్దీవులు 4) మలేషియా
7. యూఈఎఫ్ఏ ఆఫ్ యూరోపియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్స్ మహిళల దేశాల లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో ఫ్రాన్స్‌ను ఓడించి ఏ దేశాల లీగ్ దేశం విజేతగా నిలిచింది?
   1) జర్మనీ 2) నెదర్లాండ్స్
   3) ఫిన్లాండ్ 4) స్పెయిన్
8. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు, వాయు కాలుష్య ప్రదేశాలను పర్యవేక్షించడానికి 'మీథేన్‌శాట్' అనే ఉపగ్రహాన్ని ఏ అంతరిక్ష సంస్థ ప్రయోగించింది?
   1) NASA 2) Blue Origin
   3) Spacex 4) Skyroot
9. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇటీవల ఏ రాష్ట్రం/యూటీ పోలీసులు 'ఆపరేషన్ కామధేను'ను ప్రారంభించారు?
   1) లఢఖ్ 2) ఉత్తరప్రదేశ్
   3) హిమాచల్ ప్రదేశ్ 4) జమ్మూకశ్మీర్
10. 2070 నాటికి భారతదేశం నికర- సున్నా ఉద్గార లక్ష్యానికి దోహదం చేయడానికి భారత్‌లో 'జీరో కార్బన్ బిల్డింగ్ యాక్షన్ ప్లాన్'ను ప్రారంభించిన మొదటి నగరం ఏది?
    1) ఢిల్లీ 2) కాన్పూర్
    3) నాగపూర్ 4) జోధ్‌పూర్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 3 | 4. 3 |
| 5. 2 | 6. 2 | 7. 4 | 8. 3 |
| 9. 4 | 10. 3 | | |

1. అట్లాంటిక్ సైనిక కూటమిలో 32వ సభ్య దేశంగా అధికారికంగా నాటోలో చేరింది?
   1) రష్యా 2) ఫిన్లాండ్
   3) ఉక్రెయిన్ 4) స్వీడన్
2. గల్ఫ్ ఆఫ్ ఎడెన్ బల్క్ క్యారియర్ ఎంవీ ట్రూ కాన్ఫిడెన్స్ నుంచి 21 మంది సిబ్బందిని విజయవంతంగా రక్షించిన భారత నౌకాదళం ఏది?
   1) ఐఎన్ఎస్ సురల్
   2) ఐఎన్ఎస్ కోల్‌కతా
   3) ఐఎన్ఎస్ ఇంఫాల్
   4) ఐఎన్ఎస్ తరగిరి
3. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్, పెన్షనర్‌కు జనవరి 1 నుంచి ఎంత శాతం కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది?
   1) 38 శాతం 2) 46 శాతం
   3) 50 శాతం 4) 54 శాతం
4. గ్రామీణ క్రెడిట్ డెలివరీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏ బ్యాంకు 'వికాస్ స్ఫూర్తి' అనే కొత్త రుణ పథకాన్ని ప్రారంభించింది?
   1) SBI 2) UCO Bank
   3) KVGB 4) SDFC Bank
5. స్థానిక కరెన్సీలను ప్రోత్సహించడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ఏ దేశానికి చెందిన సెంట్రల్ బ్యాంక్ ఆర్బీఐ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?
   1) రష్యా 2) ఇండోనేషియా
   3) చైనా 4) యూఏఈ
6. ఇండియా ఏఐ మిషన్ కోసం కేంద్ర ప్రభుత్వం ఎంత బడ్జెట్‌ను అందించింది?
   1) రూ.10,372 కోట్లు
   2) రూ.11,372 కోట్లు
   3) రూ.12,372 కోట్లు
   4) రూ.13,372 కోట్లు
7. మీజిల్స్ అండ్ రుబెల్లా చాంపియన్ అవార్డు ఏ దేశానికి లభించింది?
   1) ఇండియా 2) జపాన్
   3) అమెరికా 4) ఆస్ట్రేలియా
8. భారతదేశపు మొదటి డ్రైవర్‌లెస్ మెట్రో రైలు ఎక్కడ ప్రారంభమవుతుంది?
   1) కోల్‌కతా 2) చెన్నై
   3) న్యూఢిల్లీ 4) బెంగళూరు
9. 10వ భారత్-దక్షిణ కొరియా కమిషన్ సమావేశంలో భారత్ నుంచి ఎవరు పాల్గొన్నారు?
   1) నిర్మలా సీతారామన్
   2) రాజ్‌నాథ్‌సింగ్
   3) అశ్విని వైష్ణవ్
   4) ఎస్ జైశంకర్
10. ప్రపంచంలోనే అతిపెద్ద 'సాహిత్య ఉత్సవ్'ను సాహిత్య అకాడమీ ఎక్కడ నిర్వహించింది?
    1) ముంబయి 2) న్యూఢిల్లీ
    3) బెంగళూరు 4) చెన్నై
11. సీ డిఫెండర్-2024 వ్యాయామం భారతదేశం ఏ దేశానికి చెందిన కోస్టుగార్డ్‌తో నిర్వహించారు?
    1) అమెరికా 2) ఇండోనేషియా
    3) నేపాల్ 4) జపాన్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 2 | 3. 3 | 4. 3 |
| 5. 2 | 6. 1 | 7. 1 | 8. 4 |
| 9. 4 | 10. 2 | 11. 1 | |

1. పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ కోసం ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌గా ఏ సంస్థ మారింది?
   1. Gebiz 2. Paytm
   3. Gem 4. Koneps
2. 2022-23లో అత్యధిక సంఖ్యలో బాల్య వివాహాలను నిరోధించిన రాష్ట్రం?
   1. బీహార్ 2. మధ్యప్రదేశ్
   3. పశ్చిమబెంగాల్ 4. జార్ఖండ్
3. ఉత్కల్ డే లేదా ఒడిశా దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు?
   1. ఫిబ్రవరి 1 2. మార్చి 1
   3. ఏప్రిల్ 1 4. మే 1

| జవాబులు | | |
|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 3 |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

